

# గాలం మింగిన చేప

పి.వి.బి.ఎస్.మూర్తి

సత్తిబాబూ నేనూ టిఫిన్ చేసి వస్తున్నాం. త్తిబాబు హడావుడిగా ఏవేవో కబుర్లు ప్తున్నాడు. నేను వక్కపొడి నముల్తూ డు చెప్పేవి వింటున్నాను. అలా మేమిద్దరం కలిసి నాలుగు రోడ్ల జంక్షన్లోకి వచ్చాం. అక్కడో అయిదు నిమిషాలు నిలబడ్డాం. అక్కణ్ణుంచి బ్రిడ్జి వేపుగా వెళ్దామనుకొని మరికొంచెం ముందుకు నడుస్తున్నాం. సరిగా అదే సమయానికి మా

ప్రక్కనే ఓ రిక్షా ఆగింది. అందులోనుంచి ఓ అందమైన సీతాకోక చిలుక దిగింది. కాని మమ్మల్నింకా చూసినట్టులేదు. సత్తిబాబు మాత్రం అటు చూసాడు. చూసిన వాడల్లా పులిపిల్లని చూసినట్టు అదిరి పడ్డాడు. వెంటనే ప్రక్కనించి పోతున్న ఓ ఖాళీ రిక్షాని పిలిచి అందులో ఎక్కికూర్చుని, నన్నూ ఎక్కమన్నాడు. వాడు ఎందుకో గాభరాపడడం గమనించాను కాని ఆ "గాభరా"ని అర్థం మాత్రం చేసుకోలేక పోయాను. నేనేం అడిగినా వాడు చెప్పే "మూడ్"లో లేడని తెల్సుకొని నేనూ మరేం అడగకుండా వూరుకున్నాను. రిక్షా కొంతదూరం పోయాక వాడు మళ్ళీ వెనక్కి తిరిగి చూడటం నేనుగమనించక పోలేదు. మరో పది నిమిషాల్లో మేం మా లాడ్జికి చేరుకున్నాం. ఇద్దరం కుర్చీల్లో చారబడిన తరువాత "ఏం గురూ, ఏం కథ?" అని నేనే అడిగాను. అప్పటికి వాడు కొంత స్థిమిత పడి నట్లున్నాడు. "చెప్తా ఒక దమ్ము కొట్టనీ" అని జేబులోంచి సిగరెట్ పెట్టెని తీసి, నాకో సిగరెట్ని అందించి, వాడొకటి ముట్టించాడు. నోటినిండా పొగ పీల్చి గదినిండా వదుల్తూ, నా వేపు చూసి అన్నాడు.

"ఆ అమ్మాయీ వూళ్ళోనే ఉంటోందా?" అని. నాకు ఏ అమ్మాయీ తెలిసినా, తెలియనట్లుగా ముఖం పెట్టి "ఏ అమ్మాయి?" అని అడిగాను.

"అదేరా ఇందాక మన ప్రక్కన రిక్షా లోంచి దిగిన ఆ అమ్మాయి." అన్నాడు.

సత్తిబాబు సంగతి నాకు బాగా తెలుసు. నేనా అమ్మాయిని 'తెల్సు' అని అన్నానో, ఎలా తెలుసు? ఎక్కడ తెలుసు? అనే సవాలక్ష ఊకదంపు ప్రశ్నల్లో నన్ను ముంచి వాడు గమ్మత్తుగా తేలిపోతాడు. అందుకే ఆ అమ్మాయి ఏం చేస్తుందో, ఎవరో తెలిసినా కిమ్మనకుండా వూరుకొని, "ఇంతకీ ఆ అమ్మాయెవరంటావ్?" అని తిరిగి వాడి మీదే బాణం వదిలాను.

"ఆ అమ్మాయి పేరు సుశీల. విజయనగరంలో గురాచారివీధిలో ఉంటుండేది కొన్నాళ్లు. ఇప్పుడిక్కడ కెలావచ్చిందా?" "అని". అని మరో సిగరెట్ని తీసి వెలిగించాడు.

"అయితే నీ కెందుకోయ్ అంత ఖంగారు?" ఒక చురక వేసాన్నేనే.

"అబ్బే. కంగారేం లేదే." అని కొంత సేపు తట పటాయించి, "గురూ, నీకో విషయం చెప్తా. ఎవరితో చెప్పవ్ గా. అలాగా ప్రామిస్ చేస్తేనే చెప్పేది అని చెయి చాపాడు. వాడి చేతిలో చేయి వేసి ఎవరితోనూ చెప్పనని ప్రామిస్ చేసేను.

సత్తిబాబు తన కథ చెప్పటం మొదలు పెట్టాడు. "అయిదేళ్ళ క్రితం. అప్పటికి నాకింకా పెళ్ళి కాలేదు. ఉద్యోగంలో చేరి రెండు సంవత్సరాలు దాటిపోతుంది, అంటే మంచి వయసులో వున్నానన్నమాట. పార్వతీపురం నుంచి విజయనగరం ప్రమోషన్ మీదా ట్రాన్స్ఫర్ చేసారు నన్ను. అప్పటికే విజయనగరంలో లాడ్జి కాని. లాడ్జిలాటి యిల్లు కాని దొరకటం మహా కష్టంగా వుండేది. వారం రోజులు గాలించాక గురాచారి వీధిలో యిరవై రూపాయిలకి ఓ లాడ్జి దొరికింది. లాడ్జి పరిస్థితిని బట్టి నాకు నచ్చలేదు మొదట. ఎందుకంటే ఆ గది బొత్తిగా లోపల వుంది. నేనెప్పుడు పిక్చర్ కెళ్ళినా, వాళ్ళొచ్చి తీసేదాకా నేను వీధిలో వుండిపోవాల్సిందే. ఒకవేళ వాళ్ళు తియ్యకతోతే, కాళ్ళకి బుద్ధిచెప్పి, ఏదేనా లాడ్జికి పోయి పడుకోవాల్సిందేతప్ప గత్యంతరం లేదు. అంతేకాదు. వాళ్ళింట్లో నుయ్యి లేదు. బాతురూం లేదు. కుళాయి మాత్రం వుంది. ఎనిమిది, ఎనిమిదిన్నర. లోపుగా నేనులేచి స్నానంచేస్తే ఫర్వాలేదు గాని లేక పోతే యిబ్బందే మరి. ఆ లాడ్జిలో దిగిన తరువాత మరో పదిహేను రోజులకి మా

కొంటిగ ఓ అతిపు మంచి బాగ్యమే దక్షిణ గట్టులో కుదిర్చాడు గాని, నాకే మార్పటం యిష్టంలేక మానేసాను. "మరెందుకు మార్పులేదని నీ సందేహం." నాకు తెలుసు, నీకా సందేహం వస్తుందని।

కాని- "అందమైన అమ్మాయి అయిష్టాం తంలం" అనిపిస్తుంటే అక్కణ్ణుంచి ఎలా మారగలను చెప్పు." అని వాడు కథ మర్చిపోతుంటే, "సర్లే అక్కడ కది వదిలిపెట్టు. ఇంక ఏంలోకిరా" అనడంతో వాడు మళ్ళీ కథలోకి వచ్చాడు

"అయితే, ఆ రూం పొన్నానాలకి, వాటికీ యిబ్బందిగా వున్నా అక్కడే వుండిపోదలిచాను మొదట్లో వారం రోజులా అమ్మాయి నా కన్పించేది కాదు కారణం - నేను రాత్రి తొమ్మిది గంటలదాకా యింటికి రాకపోవటమే. తరువాత నోరోజున ప్రతిరోజులాగే తొమ్మిది దాటాక వచ్చి తలుపు కొట్టే సరికి తలుపు తెరుచుకుంది. నా కళ్ళు జిగేల్మన్నాయి తలుపుదగ్గర నుంచున్న మెరుపుతీగను చూసే సరికి, అంతకుముందోక అమ్మాయి వుందని మాత్రం తెలుసు కాని. ఇంత మెరుపు తీగని మాత్రం తెలియదు. తలుపు తీసి నిలుచున్న ఆ అమ్మాయి నోసారి పూర్తిగా చూసాను వెన్నెల్లో మెరిసిపోతున్న పాలరాతి శిల్పంలా వుంది. నా కథలు వ్రాయటం, కవిత్వం చెప్పటం రాదుకాని, వస్తే ఆమె పేరుతో అందమైన కావ్యం వ్రాసి పారేసుండేవాణ్ణి. మరోసారి చూద్దామనుకునేసరికి తుర్రున పారిపోయింది వెనుదిరిగి

ఆ తరువాత పదిరోజులు ఆ అమ్మాయి నెంతో కష్టంమీద మంచి నీళ్ళు కావాలనో మరేదో ఓ నెపంమీద పిలిచి చూస్తుండేవాణ్ణి. వాళ్ళమ్మగారు పిలుపును బట్టి ఆ అమ్మాయి పేరు "సుశీల" ని గ్రహించాను

ఎప్పుడైతే అంత అందమైన అమ్మాయి అక్కడ వుందని తెలుసుకున్నానో ఆవేళ నుంచీ ఆఫీసు టైము తరువాత మరో నిముషం ఎక్కడా వృధా కానివ్వకుండా యింటికొచ్చేస్తుండే వాణ్ణి అప్పుడప్పుడూ మాట్లాడ్డానికి ప్రయత్నించి కృతకృత్యుణ్ణి అయ్యే వాడిని

ఇక్కడో విషయం ఆ వాటాలో వుంటున్నది ఆ అప్సరస అప్సరసతల్లి నా గదిలో నేను. ఆ అమ్మాయికి తండ్రీ అన్నదమ్ములూ ఇంకా ఎవరైనా వున్నారో లేరో మాత్రం నాకు తెలియదు. కారణం నేను తెలుసుకోవాలనుకోలేదు గనుక.

బహుశః ఆదివారం అనుకుంటా నారోజు తీరిగ్గా కూర్చుని పత్రికని తిరగేస్తున్నాను. ఆ అమ్మాయి వచ్చి ద్వారం దగ్గర నిలబడింది నా కళ్ళని నేనే నమ్మలేని స్థితిలో పడ్డాను. ఆ పత్రికని ఓ సారి యిమ్మని ముద్దు ముద్దుగా అడిగింది. అదే ఇంకొకరైతే నెత్తి మొత్తుకున్నా - ఇచ్చుండే వాణ్ణి కాను - కాని అప్సరసలా మెరిసిపోతున్న ఆ అమ్మాయి అలా అడుగుతుంటే నేనే కాదు, ఏ మొగాడు యివ్వనంటాడు చెప్పు? నువ్వడిగితే పుస్తకం కాదు, ప్రాణాలు యిచ్చేస్తాను. అన్న మాటలు నోట్లో వుంచి, పుస్తకం ఆమె చేతి కందించాను. "థాంక్స్" అన్నాను ధైర్యం చేసి. ఆ అమ్మాయి కూడా వూరుకోలేదు సుమా. ముసి ముసిగా నవ్వుతూ, ఆమె దరహాస చంద్రికలతో నన్ను పరితాపుణ్ణి చేసింది. "ఇంకేం వున్నాయ్?" అని అంది "మీకేం కావాలో చెప్పండి." అన్నాను. "ఇప్పటి కిది చాలేంగి, తరువాత మళ్ళీ నేనే అడుగుతా" అంది ఆ మాటలకి నే నెంత సంతోష పడిపోయానో నీకేం తెలుసు? ఆ పిల్ల పత్రికతో వెళ్ళిపోయింది. నా వంతా కలలా అనిపించింది. అసలాడ

దానితో మాట్లాడ్డం నాకు చాలా భయం అందుకు కారణం లక్ష్మి అనే చెప్పాలి సరదాకి రెండు గులాబీపువ్వులిచ్చానో లేదో నానా రభసా చేసి, నా పరువల్లా తీసేసింది క్లాసులో." అని వాడు మళ్ళీ దారి తప్పుతుంటే, "సర్లే, ఆ విషయం ఎందుకిప్పుడు?" అనడంతో గతంలోంచి వర్తమానంలో పడి మళ్ళీ చెప్పటం ప్రారంభించాడు

"ఆ! ఆ రాత్రంతా చచ్చాననుకో. ఎలా చేసినా నిద్ర పట్టలేదు మొత్తంమీద సిగిరెట్ పెట్టెతో ఆ రాత్రిని త్రిప్పేశాను.

నేను స్నానం చేసుకొని, బట్టలెండ వేస్తుంటే ఆ అమ్మాయి తల్లి యిలా అంది నాతో, "మా తండ్రి బాబు! నే నర్జంటుగా పని మీద రెండు రోజులు ఊరికెళ్ళాలి. అమ్మాయిని తీసికెళ్ళిపోదామంటే అవకాశం లేదు. అందుకని అమ్మాయి యొక్కర్తే ఇక్కడుంటుంది. అదసలే భయస్తురాలు కూడాను మరేం లేదు మీరే ఏమనుకోకపోతే చిన్నమాట మరీ అంత రాత్రి చేసేయకుండా కొంచెం యిదొగ్గేస్తుండండి నే నచ్చేస్తే వెగిరంగానే వచ్చేస్తా లేకపోతే మర్రెండు రోజులయినా అవొచ్చు" అని ఆ రోజు నా ఆనందానికి లెక్క కట్టాలంటే ఈ అంకెలే చాలవేమో గురూ! నే నా రెండ్రోజులూ ఆఫీసుకి సెలవు పెట్టేశాను.

కోరికల ఆకాశంలో చంద్రుడిలా విహరిస్తున్న నాకు స్మృతిపథంలో లక్ష్మి దట్టమైన మేఘంలా తిరగటంతో నా ఆనందం అంతా పటాపంచలైంది. చెంప చెళ్ళుమనిపించినట్లుగా అయింది. పానకంలో పుడకలాగా లక్ష్మి వచ్చి నా ఆనందానికి భంగం కలుగజేసిపోయింది కాని నాకనిపించింది "సుశీల" లక్ష్మి అంత కర్కశురాలు కాదని పోల్చి చూస్తే సుశీలకు, లక్ష్మికి సహస్రాంశాలు తేడా. వెంటనే నా దృష్టిపథంలో వున్న లక్ష్మిని చెరిపేశాను. తలుపు దగ్గర నిల్చున్న సుశీల ముగ్ధమోహన స్వరూపం పత్రిక యిచ్చేస్తూ, "ఇంకేమైన ఉంటే యిస్తారా?" అంది. పుస్తకం తీసుకుంటూ, ఆ అమ్మాయి చేతిని నొక్కాను. ఏమి ఎరగనట్టు సారీ అని "ఏం కావాలి?" అన్నాను

"ఏమున్నా సరే"

"నే నున్నాను కావాలా?" అన్నాను ధైర్యాన్ని కూడదీసుకొని. అప్పుడు నా కాళ్ళ క్రింద భూమి కదిలిందో లేదో కాని నాకు మాత్రం కదిలినట్లే అనిపించింది.

"ఇయ్యగలరా?"

నే నూహించలేదా సమాధానం "అబ్బ. కొంటె కోణంగివే" అన్నాను.

"మీరు కారా?" అన్నదా అమ్మాయి.

ఆమెని కౌగిలిలో బంధించాను

"అబ్బ... వదలండి! అమ్మ లేదని మీరింతగా సాహసించటం మీకు భావ్యంగా లేదు" అంది నా చేతులలో నుండి విడిపోతూ.

ఆ తరువాత నేను నరాలను కొరికే శీతకాలపు చలికే మాత్రం భయపడలేను

ఇంతెందుకు? నేనూ, సుశీల విహరించిన లోకాల్లో ఎవరూ విహరించలేదేమో!

నేను లేని సుశీల లేదు.

సుశీల లేని నేనులేను.

సుశీలకి ఏది కావాలంటే అదే తెచ్చి యిచ్చేవాడిని నా జీతం చాలక యింటి నుండి కూడా డబ్బు తెప్పించుకుంటూ వుండేవాణ్ణి. ఏవేవో కుంటిసాకులు చెప్పి

ఆ రోజు నేను ఆఫీసుకి బయల్దేరి పోతూంటే "అమ్మ రమ్మంటోంది. ఒక్కసారి రండి" చిలక పలుకులు పలుకుతూ వెళ్ళిపోయింది సుశీల నేను పిలుస్తున్నా వినిపించుకోకుండా నేను వెళ్ళాను వాళ్ళమ్మగారు నన్ను కుర్చీలో కూర్చోమని చెప్పి. కాఫీ. టిఫిన్ తెచ్చి నా ముందుంచారు. నేను కాఫీ త్రాగుతూండగా వాళ్ళమ్మగారిన్నారు

"బాబూ ఇంత న్యాయం జరిగి పోతుం

దనుకోలేదు. రాత్రి మా అమ్మాయి ద్వారా అంతా తెలుసుకున్నాను అదొత్తి అమాయికురాలు నీలాంటి బుద్ధిమంతుడి వల్ల అదితల్లి కాబోవటం సంతోషమేగాని. యింకొకరైనట్లయితే మా బ్రతుకేం కావాలి బాబూ నువ్వయినా త్వరలో ఆ మూడు ముళ్ళు వేసేస్తే. ఆపై మీ రిద్దరూ ఎలా తిరిగినా పరవాలేదు. లేకపోతే లోకం బతక నివ్వదు బాబూ !" అని.

బయటెక్కడయినా పిడుగులు పడ్డాయో లేదోకాని. నా గుండెలో మాత్రం ఓ పిడుగు పడింది. అయితే అక్కణ్ణుంచి ఆ తరువాత ఎలాగ బయట పడ్డానో నాకే తెలియదు. మా నాన్నకి విషయం తేలిస్తే నా ఎముకల్ని ములక్కాడల్లా తరిగి పారేస్తాడు అదితప్పదు అక్కడ లాడ్జిలో నా సామాన్లు కొంత డబ్బూ వున్నా వాటికో దణ్ణం పెట్టి వచ్చినంత కష్టం మీద మళ్ళీ పార్వతీపురం ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నాను." అని కధ ముగించి "అదీకధ" అని మరో సిగిరెట్‌ని తీసి వెలిగించాడు.

"ఆ అమ్మా యెందుకొచ్చినట్టు" అన్నాడు సంశయంగా, వాడికోసమే వచ్చిందేమో నన్న భయం మాత్రం వాణ్ణింకా వదలలేదు.

నా కేమీ తెలియదన్నాను. వాడా కధ చెప్పిన తరువాత నాకు విపరీతమైన నవ్వొచ్చింది. నాకా అమ్మాయి గురించి బాగా తెలుసు. ఆ పిల్లగాని, వాళ్ళమ్మగాని వీడనుకున్నంత తెలివి తక్కువ వాళ్ళు మాత్రం కారు వీడిలాంటి వేటగాళ్ళనీ వాళ్ళగాలాల్ని కూడా మింగేసి దర్జాగా విహరిస్తున్న చేపలు వాళ్ళు ఆ విషయం సత్తిబాబుకు చెప్తే సత్తిబాబు సుతరామూ నమ్మడు, వాణ్ని నమ్మించగలను అందుకు నా దగ్గిరి ఆధారాలు కూడా వున్నాయి కాని వాడిని నమ్మించటం నా ఉద్దేశ్యం కాదు వాడలాగే భయ

పడాలి ;

ఎందుకంటే "సుశీల" అలాంటిది అని తెలిస్తే అందరు ఆడవాళ్ళు వాడి దృష్టికి "సుశీల" ల్లాగానే కనిపిస్తారు. అందుకే నేనేమీ అనకుండా వూరుకున్నాను

★

# విక్రమ విజయం

(44 వ పేజీ తరువాయి)

బంధుత్వం దయ, నీతి అన్నీ బలాదూరు" అన్నాడు భాను.

"తప్పుడు వెధవలు" కసిగా అన్నాడు సోము ;

ఎవ్వరూ ఏమీ మాట్లాడలేదు.

వాళ్ళు రాజధానిలోకి ప్రవేశించేసరికి వీధులన్నీ గందరగోళంగా వున్నాయి జనం గుంపులు గుంపులుగా తిరుగుతున్నారు. సైనికులకి వాళ్ళని ఆపడానికి గుండెలు చాలడం లేదు

"మనవాళ్ళల్లో చాలా భాగం ఇప్పటికే నగరంలోకి చేరినట్లున్నారు"అన్నాడు భాను.

"ఇప్పుడేం చేద్దాం ?" అన్నాడు విక్రముడు.

"ముందు అత్తయ్యనీ సుభద్రనీ శ్రీపతి ఇంట్లో వాళ్ళనీ సైనికుల బారినుండి కాపాడాలి" అన్నాడు భాను.

"అయితే సైనికులు ." ఏదో అనబోయాడు విక్రముడు.

"వుత్త పిరికిపందలు. పదండెహె ! ఒక్కోడి అంతు తేలుస్తాను" అన్నాడు సోము గుర్రాన్ని మరింత వేగంగాపోనిస్తూ.

వాళ్ళు కొంత దూరం వెళ్ళేసరికి ఇద్దరు కుర్రాళ్ళు ఎదురుపడ్డారు వాళ్ళు శ్రీపతి ప్రక్కింటి వాళ్ళ పిల్లలు. వాళ్ళకి విక్రముడు బాగా తెలుసు. [సశేషం]